

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,7 జులై 2025

8 పేజీలు


## దొమ్మేటి వెంకటరెడ్డి

# ఆశయాలు కొనసాగిద్దాం

**- శెట్టిబలిజ జాతి ఔన్నత్యానికి కృషి చేద్దాం - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శెట్టి బలిజ జాతి పితామహుడు స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేసి, శెట్టిబలిజ జాతి ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.కాకినాడ రామారావు పేటలోని శెట్టిబలిజ సంక్షేమ సంఘం భవనంలో రోటరీక్లబ్ ఆఫ్ కాకినాడ గ్రీన్ సిటీ, పలువురు దాతలు ఆధ్వర్యంలో బీసీ విద్యార్థులకు సమకూర్చిన పరుపులుపంపిణీకార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. తొలుత శెట్టిబలిజల ఆరాధ్య దైవం దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రిసుభాష్ మాట్లాడుతూ పేదరికంతో అట్టడుగున ఉన్న జాతీయులకు చేయూతనందించి వారిఆర్థిక అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘంపలువురు విద్యార్థులకు ఉచిత భోజన,వసతితోపాటు దాతల సహకారంతో పరుపులు కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఐకమత్యంతోనే ఏజాతి అయినా సమాజంలో మనుగడ సాధిస్తుందని అన్నారు.తమ జాతి ప్రజలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, జాతీయ బీసీ సంక్షేమ

- తరువాయి 2లో..

## విద్యార్థి దశ నుండి లయన్స్‌క్లబ్ సేవలను చూస్తూ పెరిగా : మంత్రి దుర్గేష్

-పెరవలి మండలం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

-నూతన కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్

-నూతన సభ్యులచే ప్రమాణం చేయించిన వంక రాజకుమారి




**పెరవలి,మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుండే లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను గమనిస్తూ ఎదిగిన తనకు తాను చేసేసేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ సేవలేస్ఫూర్తి అని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పెరవలి మండలం లైన్స్‌క్లబ్‌కు 2025-26 లైన్ స్టిక్ సంవత్సరానికి నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహొత్సవం జూలై 6వ తేదీ ఆదివారం పెరవలి దీపిక కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు మరియు లైన్స్ క్లబ్ సేవలను గుర్తు చేసుకున్నారు.15సంవత్సరాల క్రితం2010 సంవత్సరంలో పెరవలి మండలం లైన్స్‌క్లబ్‌ను ప్రారంభించిన ప్రముఖ పారిశ్రామికవేత్త శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులు పదవి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ పెరవలి మండలం లైన్స్ క్లబ్‌లో పెరవలి మండలానికి చెందిన 18 గ్రామాల నుండి సభ్యులు నంబర్లు గా ఉంటూ స్థానికంగా ఎక్కడ అవసరం ఉందో తెలుసుకుని అక్కడ అవసరాలు తీరుస్తున్న పెరవలి మండలం లైన్స్ క్లబ్ కు నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన దేవరపు వెంకటరాయుడు,సెక్రెటరీ సలాది ఉదయభాస్కర రావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, ఇతర కార్యవర్గ సభ్యుల రానున్న కాలంలో

- తరువాయి 2లో..

## ప్రజలకు సుపరిపాలన అందిస్తూ తొలి అడుగుతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం

**-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గండేపల్లి మండలంలో మల్లేపల్లి నీల కుండీల పేట రామాలయం వద్ద నుండి కూటమి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని కూటమి పార్టీల శ్రేణులతో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో

- తరువాయి 2లో..

## ప్రజావసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోంది

**-ఎమ్మెల్యే వరుపుల**

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధికారం చేపట్టిన సంవత్సరకాలంలో రాష్ట్రంలో సుపరి పాలన అందించారని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.ఆదివారంఏలేశ్వరం మండలం రమణయ్యపేట గ్రామంలోఆమె ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

- తరువాయి 2లో..



## ప్రజలు విశ్వాసానికి నిదర్శనం “సుపరిపాలన”

– మంచి పాలన, ప్రతి ఇంటికి సంక్షేమమే చంద్రబాబు సంకల్పం

– కార్మిక శాఖ మంత్రి సుభాష్, కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే “పిల్లి”





**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రతి గ్రామానికి మంచిపాలన,ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే చంద్రబాబు సంకల్పమని, సుపరిపాలన కార్యక్రమం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లిఅనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఇంద్రపాలెం గ్రామంలో చేపట్టిన “సుపరిపాలన తొలిఅడుగు” కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి కార్మిక శాఖ మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై మంత్రి సుభాష్‌ను

- తరువాయి 2లో..

# హ్యాట్సాఫ్ పోలీస్

**- ఎస్ఐ, కానిస్టేబుల్ కుటుంబాలకు 31 లక్షల ఆర్థిక సాయం**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో కఠినంగా ఉండటమే కాదు ఆపదలో ఉన్న సహచర ఉద్యోగి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో కూడా తమకు తామే సాటిని నిరూపించుకున్నారు పోలీసులు.ఆంధ్రప్రదేశ్ మరియుతెలంగాణ రాష్ట్రాల్లోని 2009 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన 1100 మంది ఎస్సైలు సమకూర్చిన 26లక్షల ఆర్థికసాయం ఆదివారం ఆలమూరు ఎస్సై అశోక్ కుమార్ కుటుంబనికి అందించారు. 2009లో ఉద్యోగంలో జాయిన్ అయిన ఎస్ఐలు

- తరువాయి 2లో..

# వాడపల్లి నిండుగా... భక్తి మెండుగా
# అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు





**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినం కావడంతో ఆదివారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజనంతో కిటకిటలాడింది.

స్వామివారిని మాడ వీధులలో గరుడ వాహనంపై ఉంచి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏడువారాల నోచుకునే భక్తులు నోములు తీర్చుకున్నారు. దీంతోఆలయ పరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి.వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. అన్నదాన భవన నిర్మాణానికి యానాం కు చెందిన సలాది శ్రీనివాస్, సత్యవతి దంపతులు రూ. 50,116లు;వద్దిపర్రుకు చెందిన రావిపాటి గోవిందరావు, రత్నమాల దంపతులు రూ.30 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## ప్రజావసరాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోంది

**మొదటిపేజి తరువాయి**

అహర్నిశలు కృషి చేస్తున్నారని, సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు రెండు కళ్ళుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపిస్తున్నాం´న్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందించారు అన్నారు. సంవత్సరంలో సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచేందుకే ఈ ముందడుగు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా కరపత్రాలుపంపిణీ చేశారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గానీ ఎమ్మెల్యేలు,ఎంపీలు ప్రభుత్వ యంత్రాంగం గాని ప్రజల ముందుకు వెళ్లేందుకు శాసనం చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా 'దేశం' నేత నాయుడు అభిమానుల పూజలు

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీమహా విష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన తొలి ఏకాదశి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు.ఆదివారం రుస్తుం బాధలోని జగన్నాథస్వామి ఆలయంలో ఈపూజలు నిర్వహించారు.నాయుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆయన ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ,నియోజవర్గ ప్రజలు సుభిక్షం గా ఉండాలని జగన్నాథ స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క దాడిలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించండి

### వైద్యులను ఆదేశించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** జీలుగుమిల్లి గ్రామంలో ఆదివారం ఉదయం పిచ్చి కుక్క దాడిలోతీవ్ర గాయాలు పాలైన 9మంది క్షతగాత్రులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరామర్శించారు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అయితే జీలుగుమిల్లి నుంచి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చేరిన క్షతగాత్రులకు సరైన వైద్యం అందించకుండా ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు బాధితులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకువచ్చారు. సిబ్బంది వ్యవహరించిన తీరుపై సక్రమంగా లేదని ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే బాలరాజు వైద్య సిబ్బంది చేసిన వైద్యం సక్రమంగా లేకపోవడంతో వైద్య సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు పట్ల ఇటువంటి నిర్లక్ష్యం తగదని వైద్య సిబ్బందిని హెచ్చరించారు.మరోసారి పునరావృతం కాకుండా ఉన్నతాధికారులతో మాట్లాడతానని అన్నారు. కుక్క దాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కుక్క తమపై దాడి చేయడంతో తీవ్ర గాయాలై ఆసుపత్రిపాలయ్యామని తెలిసి పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్యే బాలరాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# హ్యాట్సాఫ్ పోలీస్

**మొదటిపేజి తరువాయి**

అందరూ 2020లో 2009 బ్యాచ్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీగా ఏర్పడి ఆపదలో ఉన్న వారికి ఆపన్నాస్తం అందిస్తున్నారు. అందులో భాగంగా జూన్ 26న తెలంగాణ రాష్ట్రం కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్సై అశోక్ కుమార్ స్వస్థలం నరసాపురం చేరుకుని వారి కుటుంబ సభ్యులకు 26లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా,2009 బ్యాచ్‌కి చెందిన అధికారి బృందం అశోక్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన భార్య మరియు ఇద్దరు కుమారులకు ఒకరు బీటెక్ 1వ సంవత్సరం విద్యార్థి, మరొకరు 9వ తరగతి విద్యార్థికి ధైర్యాన్ని, మానసిక మద్దతును ఇచ్చి తమప్రగాఢసానుభూతిని తెలియ జేశారు. అలాగే అదే ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లేస్సన్ జీవన్ స్వగ్రామం ఆలమూరు చేరుకుని కానిస్టేబుల్ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 2009 ఎస్ఐ బ్యాచ్ వెల్ఫేర్ సొసైటీ 2020లో స్థాపించబడి ఇప్పటివరకు ఆపదలో ఉన్నవారికి సొసైటీ ద్వారా రూ.2 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు మానవీయత, కోణంలో ఐక్యత ద్వారా సహచర కుటుంబీకులును ఆదుకుంటున్న 2009 బ్యాచ్ నైతిక విధానం, ప్రేరణను పలువురు అభినందించారు. ఈ బ్యాచ్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర బ్యాచ్లు కూడా ఈ విధంగా వెల్ఫేర్ సొసైటీలను ఏర్పాటు చేసి, సహాయసహకారాలను కొనసాగిస్తున్నాయి అని సొసైటీ సభ్యులు తెలిపారు. చిన్న చిన్న సహాయాలు కలిస్తే, ఒక కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి అనే నమ్మకంతో ఈ సమితి ముందుకు సాగుతూ ఆపదలో ఉన్న కుటుంబీకుల నుంచి ఆశీర్వచనాలు పొందడం నిజంగా అభినందనీయమని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

### దొమ్మేటి వెంకటరెడ్డి
## ఆశయాలు కొనసాగిద్దాం

**మొదటిపేజి తరువాయి**

సంఘం రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్,డాక్టర్‌కాదావెంకట రమణ, బీసీ సంఘ నేతలు నురుకుర్తి వెంకటేశ్వర్లు, పెద్దాపురం నియోజవర్గ కన్వీనర్ పెంకే వెంకటలక్ష్మి, మండల అధ్యక్షులు సింహ గోవింద్,దాతలుపాలిక వేణుబాబు, రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ గ్రీన్ సిటీ మాజీ అధ్యక్షులు దొడ్డి వీరేంద్ర,వాసంశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి లయన్స్‌క్లబ్ సేవలను చూస్తూ పెరిగా : మంత్రి దుర్గేష్

**మొదటిపేజి తరువాయి**

ఇదే సేవభావాన్ని కొనసాగించాలని ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌కోరారు. ఈరోజు పెరవలి మండలం లైన్స్‌క్లబ్‌లోచేరిన నూతన సభ్యులచే రవళి స్పిన్నర్స్ జేఎండి వంక రాజకుమారి ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పిడిజి గట్టిం మాణిక్యాలరావు, గాట్ సర్వీస్ చైర్పర్సన్ లైన్ పుట్ట విజయ శ్రీ, రీజనల్ చైర్ పర్సన్ అల్లూరి గౌరీరావు, జోన్ చైర్ పర్సన్ మాదిరెడ్డి కృష్ణ కుమారి, పెరవలి మండలం లైన్స్ క్లబ్ కార్యవర్గం మరియు సభ్యులతోపాటు పైడిపర్రు తేతలి లైన్స్ క్లబ్ సభ్యులు, తిమ్మరాజుపాలెం లైన్స్ క్లబ్ సభ్యులు పెరవలి మండలానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన అందిస్తూ తొలి అడుగుతో ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**


చేసిన అభివృద్ధిని, చేయవలసిన అభివృద్ధి, వారి సమస్యల మీద ప్రజాభిప్రాయ సేకరణ చేసి కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సంవత్సరం కాలంలో అవ్వలకు తాతలకు, దివ్యాంగులకు పింఛన్ పెంచి అందించామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తుందని, నిరుద్యోగులకు డిఎస్సి ప్రకటించామని, తల్లికి వందనంతో ప్రతి బిడ్డకు 13 వేల రూపాయలు అందిస్తుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి అన్నదాత సుఖీభవ అందిస్తామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమా వివరాలను కూడా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్ రావు, కొత్త కొండబాబు, అడబాల భాస్కరరావు, సుంకవిల్లి రాజు దిడ్డి శ్రీను, సర్పంచ్ గంగరాజు, తెలగ రెడ్డి భద్ర రావు, తెలగరెడ్డి ప్రకాష్ రావు, చింతపల్లి భద్రరావు, రామకృష్ణ యాదవ్, కొల్లు త్రిమూర్తులు, కలిమి శ్రీను, తలారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విశ్వాసానికి నిదర్శనం "సుపరిపాలన"

**మొదటిపేజి తరువాయి**

హారతులతో,పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ. ప్రభుత్వ పథకాలు,సంక్షేమకార్యక్రమాలపైప్రజలకువివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈసందర్భంగా మంత్రి వాసంశెట్టిసుభాష్, కోఆర్డినేటర్‌పిల్లి సత్య నారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిష్కరిం చేందుకు ఈకార్యక్రమం చేపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" పథకాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దేమార్గంలో విప్లవా త్మకంగా ఉంటాయనితెలిపారు.ప్రతి కుటుంబానికి శాశ్వత భద్రత, అభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పూర్తిస్థాయి మద్దతునిచ్చే విధంగా ఈ ఆరు పథకాలు రూపొందించబడినట్లు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా చంద్రబాబు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వత హామీ ఇస్తున్నారన్నారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు,లోకేష్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 1537 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,120 ఇంటర్మీడియట్ ప్రభుత్వ , ప్రవేట్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : సమగ్ర శిక్ష కార్యక్రమంలో భాగంగా విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలకు ప్రాధాన్యత నిస్తూ జూలై 10న మెగా పేరెంట్, టీచర్ సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియచేశారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం పై క్షేత్ర స్థాయి విద్యా , అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల దిశగా సమగ్ర చర్యలు తీసుకోవాలని, ఇందులో విద్యార్థుల తల్లితండ్రులను, సంరక్షకులను భాగస్వామ్యులను చెయ్యాలని చెప్పారు. జిల్లాలోని 987 ప్రభుత్వ, 550 ప్రవేటు పాఠశాలల్లో , 15ప్రభుత్వ ,2 ఎయిడెడ్, 6 సాంఘిక సంక్షేమ, 74 ప్రవేట్ కలిసి 120 ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యా నాణ్యతను మెరుగు పర్చేందుకు సమగ్ర శిక్షా మిషన్ కింద ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాల ఆధారంగా బోధన సేవల నాణ్యతను అంచనా వేయడానికి మెగా పేరెంట్ మీట్ ఒక కీలక వేదిక అవ్వాలని చెప్పారు. తల్లిదండ్రులు పాఠశాలకు విచ్చేసి తమపిల్లల అభ్యాస ప్రగతి,బోధన ప్రమాణాలపై ఉపాధ్యాయులతో చర్చించి అభిప్రాయాలు వెల్లడించవచ్చు అని తెలిపారు.అదేవిధంగా జిల్లాలో ఉన్న 550 పైగా ప్రవేట్ పాఠశాలల్లో, 74 ప్రవేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో కూడా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సేకరించేందుకు సమగ్ర ప్రశ్నావళి రూపొందించి, దాని కనుగుణంగా అభిప్రాయ సేకరణ చెయ్యడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఇందులో బోధన, భోజనం, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధన కౌశలం పద్ధతులు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల నుండి కనీసం 50 మంది విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించవలసి ఉంటుందన్నారు. వీటిని జిల్లా పాఠశాల విద్యాధికారి కార్యాలయం ఆధ్వర్యంలో విశ్లేషించి, తగిన పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను మెరుగుపరిచే లోతైన చర్చలకు వేదికగా ఈ సమావేశం నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల నమ్మకాన్ని మరింత పెంచే అవకాశం ఉందని కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. సమగ్ర శిక్షా కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొంటూ, ఈ అభిప్రాయ సేకరణ, పేరెంట్ దినోత్సవం వంటి కార్యక్రమాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచనలు చేశారు. రానున్న మూడు రోజులు క్షేత్ర స్థాయిలో విద్యార్థుల తల్లి భాగస్వామ్యం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అన్ని యాజమాన్యాల లోని కళాశాలల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# జెడ్‌పీహెచ్‌ఎస్ మాధవపట్నంలో 300 మంది విద్యార్థులకు స్కూల్ డైరీల పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్** : పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు, గంగిరెడ్డి రచన మరియు చరణ్ ల కుమార్తె ఐరా పేరు మీద, జెడ్‌పీహెచ్‌ఎస్ మాధవపట్నం పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ఎంఈఓ రామకృష్ణ, హెడ్ మాస్టర్ మురళీకృష్ణ మరియు ట్రస్ట్ సభ్యుల చేతుల మీదగా స్కూల్ డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవహరించిన ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువులో మార్గదర్శకంగా డైరీలు ఎంతగానో అలాగే విద్యార్థుల మానసికోత్సాహాన్ని పెంచే ఈ విధమైన కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండలం ఎంఈఓ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళీకృష్ణ, పిటి, ఉపాధ్యాయులు మరియు ట్రస్ట్ సభ్యులు సురేఖ, ప్రసాద్, త్రినాథ్, పవన్ కుమార్, సరోజ మరియు అప్పారావు పాల్గొన్నారు.

# కూనవరం నిర్వాసితుల ఇళ్ల స్థలాల కేటాయింపులో గందరగోళం



**కూనవరం, మేజర్ న్యూస్** : రెండు జీవనదులు ప్రవహిస్తూ వేలాది ఎకరాల సాగు భూమిని వదులుకొన జీవిస్తున్న కూనవరం నిర్వాసితుల పట్ల అధికారులు శ్రద్ధ వహించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిర్వాసితులు కోరుతున్నారు. శుక్రవారం నాడు కూనవరం నిర్వాసితులను పశ్చిమగోదావరి జిల్లా తాడువాయి సమీపంలోని సల్లవారిగూడెంలో ఇళ్ల స్థలాలను నిర్వాసితులకు అధికారులు 500 మందికి సరిపోను స్థలాన్ని చూపించారు. కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో పిడిఎఫ్ పరిధిలో ఉన్న 2500 మంది నిర్వాసితులకు ఇళ్లను అధికారులు కేటాయించవలసి ఉన్నది. సల్లవారిగూడెంలో ఉన్న భూమి కూనవరం నిర్వాసితులకు సరిపోదు సుమారు 1800 మంది నిర్వాసితులకు ఆ ప్రాంతంలో స్థలం లేదు. నిర్వాసితుల పట్ల అధికారులు సరైన అవగాహన లేకుండా ప్రజలను తరలించటం ప్రజల ఆగ్రహానికి అవకాశం కల్పించారు. వేల ఎకరాల సాగు భూమిని ప్రాజెక్టుకి ఇచ్చి నిరాసులైన కూనవరం ప్రజానీకానికి ఇళ్ల స్థలం కేటాయించకపోవడం బాధాకరం. ఎప్పటికైనా రాజకీయ నాయకులు మేధావులు రాజకీయాలు పక్కన పెట్టి నిర్వాసితుల తరుపున పోరాడి కూనవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గతంలో విఆర్ పురం ఏలేరుపాడు కుకరురు మండలాలకు చెందిన గిరిజనేతరులకు స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు న్యాయం చేశారు. కూనవరం నిర్వాసితులకు కేవలం స్థలం వరకే ఇస్తాం ఇళ్ల నిర్మాణాన్ని నిర్వాసితులే చేపట్టాలని ఇంటి కోసం రెండు లక్షల 85 వేల రూపాయలు ఇస్తామని అధికారులు తెలియపరిచారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే నగదు సరిపోదని నిర్వాసితులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు పార్టీలతో నిమిత్తం లేకుండా నిర్వాసితుల తరుపున పోరాడి స్థలం ఇళ్ల నిర్మాణం ప్రభుత్వమే నిర్మించే విధంగా అధికారులపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు వైస్సార్సీపీ సర్వసభ్య సమావేశం

**– పిఠాపురం వైసీపీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు అనగా 7 జూలై 2025న నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9:30 గంటలకు గొల్లప్రోలు సత్య కృష్ణ కళ్యాణమండపం నందు పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్సిపి పార్టీ సర్వసభ్య సమావేశము జరుగునని, ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్/శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్ససత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, పార్లమెంట్/అసెంబ్లీ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశమునకు పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సంస్థాగత ప్రతినిధులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు మరియు జడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ వైస్ చైర్మన్లు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్స్ సభ్యులు, సర్పంచ్ & వైస్ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు అందరూ హాజరు హాజరుకావాలని కోరారు.

# వరల్డ్ జునోసిస్ డే సందర్భంగా ఎఆర్‌వి వ్యాక్సిన్‌లు

**– ప్రతీఒక్కరూ పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్‌లు వేయించాలి**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా రాష్ట్ర, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు ఆదివారం పెద్దాపురం పట్టణ, మండలంలో పశు సంవర్ధక శాఖ ఏడిఏ టి.ఎన్.వి.ఎన్.రామస్వామి పర్యవేక్షణ లో పెంపుడు కుక్కలకు ఎఆర్‌వి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఏడి తుమ్మల రామస్వామి మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందని కావున ప్రతీఒక్కరూ పెంపుడు కుక్కలకు ఎఆర్‌వి వ్యాక్సిన్‌లు వేయించాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా మండలంలో దివిలి గ్రామంలో పశువైద్యశాల నందు విఏఎస్ డాక్టర్ మస్తాన్‌బీ, కాండ్రకోట పశువైద్యశాల నందు పశు వైద్యులు డా.గంగాభవాని, ఆనూరు పశువైద్యశాల నందు డా.రాకేష్, ఆర్.బి.పట్నం పశువైద్యశాల నందు డా.గోలి వీర్రాజుల ఆధ్వర్యంలో పెంపుడు జంతువులకు ఎఆర్‌వి వ్యాక్సిన్‌లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పశువైద్యశాల సిబ్బంది, జంతువుల పెంపకందారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : మండలంలోని దూసర పాము గ్రామ శివారు శనివారం రాత్రిజరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. దూసరపాము నుండి రాజవొమ్మంగి మోటరుబైక్ పై వస్తున్న గొల్లపల్లి శ్రీనివాస్, దూరిపల్లి వివేక్ వర్ధన్ లకు కాళ్ళు విరగగా, సోముల వంశీకి మొఖానికి గాయాలయ్యాయి. వీరికి స్థానిక పిహెచ్‌సి లో ప్రథమ చికిత్స చేసి రాజమహేంద్రవరం, నర్సీపట్నం రిఫేర్ చేశారు.

# లయనిజంలో రోల్ మోడల్‌గా గుప్త టీం సేవలు





**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దుల వి ఎస్ శ్రీరామ గుప్తా టీం చేసిన చేసిన సేవా కార్యక్రమాలు లయనిజంలో ఒక చరిత్రగా నిలుస్తుందని పలువురు కొనియాడారు. ఆదివారం నాడు స్థానిక లయన్స్ క్లబ్ గోదావరి కమ్యూనిటీ హాల్ నందు లయన్స్ రాజమహేంద్రవరం క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపనోత్సవం ఘనంగా జరిగింది క్లబ్బు 63వ అధ్యక్షులుగా ఎం.ఎన్.వి కిరణ్ కుమార్, కార్యదర్శిగా తేజ కల్దారి, కోశాధికారిగా తమ్మన అగం ప్రియతము ల చేత పాస్ట్ డిజిటల్ గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు.లయన్స్ రాజమహేంద్రవరం కాంబో 62వ అధ్యక్షులుగా భాధ్యతలు నిర్వహించిన మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్తా గత సంవత్సర కాలంగా చేసిన సేవాకార్యక్రమాలు లయనిజంలో ఒక చరిత్రగా నిలిచిపోతుందని ప్రస్తుత కార్యవర్గం ప్రశంసించడమే కాక ఆయనను ప్రత్యేకంగా ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. గత సంవత్సర కాలంలో 1571 సేవా కార్యక్రమాల ద్వారా 1,70,886 మంది లబ్ధి పొందారని గుప్తా తన ప్రసంగంలో ప్రస్తావించారు. అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 321 సేవా కార్యక్రమాలు నిర్వహించి 98 77 మంది లబ్ధి పొందారని, చైల్డ్ హుడ్ క్యాన్సర్ ప్రాజెక్టులో 102 వైద్య నిర్వహించి 24,961మందికి వైద్య సేవలు అందించారని, 91 డయాబెటిక్ క్యాంపు నిర్వహించి 16,206 మందిని పరీక్షించడం జరిగిందని, 4 డిజాస్టర్ క్యాంపు నిర్వహించి 4,100 మందికి సేవలు అందించడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా 100 క్యాంపులు నిర్వహించి 25,164 మందికి అవగాహన కల్పించడమే కాక మొక్కలు నాటడం జరిగిందన్నారు. మానవతా దృక్పథంలో భాగంగా 577 కార్యక్రమాలు నిర్వహించి 25,328 మందికి సహాయం చేశామని, హంగర్ ప్రాజెక్టులో భాగంగా 213 కార్యక్రమాలు చేపట్టి 42, 588 మందికి సహాయ కార్యక్రమాన్ని చేసామని ,విజన్ ప్రాజెక్టులో భాగంగా 87 శిబిరాలు నిర్వహించి 17,460 మందికి పరీక్షలు నిర్వహించామని యువతకు 76 శిబిరాలు నిర్వహించి 5,202 మందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని గుర్తు చెప్పారు. గత సంవత్సరం క్లబ్బులో చేపట్టిన వివిధ కార్యక్రమాల విజయవంత్యానికి సహకరించిన నగర ప్రజలకు మరియు క్లబ్ సభ్యులకు గుప్త ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. లయన్స్ సెక్రెటరీ వెన్న కుమారస్వామి గత సంవత్సరంలో చేసిన వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. గ్రంధి వెంకటేశ్వరరావు మరియు క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మీ వసంతకుమారిల సహకారంతో క్లబ్బు ఉన్నతికి ఎంతో సహకరించిందన్నారు. మరియు అనేక కాలేజీలలో క్యాన్సర్ అవగాహన సదస్సులకి సహకరించిన డాక్టర్ పట్నాల విశ్వనాథ్, వివిధ సమావేశాలకు సహకరించిన వైశ్య హాస్టల్ సెక్రెటరీ సత్యవరపు సత్యనారాయణ మరియు మొక్కలను అతి తక్కువ ధరకు ఇచ్చి క్లబ్ సేవలకు సహకరించిన కడియపులంక చెక్క శివయ్య, లక్ష్మీ దుర్గ నర్సరీలను ప్రత్యేకంగా అభినందనలతో సత్కరించారు.నూతన ప్రెసిడెంట్ లయన్ కిరణ్ కుమారు ఈ సంవత్సరం కూడా లైన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ప్రతిష్ట పెంచే విధంగా సభ్యులు మరియు ప్రజల సహకారంతో మంచి సేవా కార్యక్రమాలు చేస్తామని దానికి అందరూ సహకరించాలనికోరారు. ముఖ్యఅతిథి లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు ప్రసంగిస్తూ లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం క్లబ్ ఒక రోల్ మోడల్ అని, మీరు చేసే కార్యక్రమాలు ఎంతో గౌరవాన్ని పెంచుతుందని, ఈ సంవత్సరం కూడా మన ఇంటర్నేషనల్ మరియు డిస్ట్రిక్ట్ తెలియజేసిన అన్ని సేవా కార్యక్రమాలను చేయాలని కోరారు.నూతన సభ్యులుగా అడ్వకేట్ షేక్ హసీనా బేగం మరియు రేణుకా శ్రీదేవులను ప్రమాణస్వీకారం చేయించారు. సమావేశానికి అడ్మిన్ గ్రంధి లక్ష్మీ వసంతకుమారి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జిల్లా ప్రతినిధులు వైస్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, రీజియన్ చైర్ పర్సన్ లైన్ కొయ్యన కుమారి, జోన్ చైర్పర్సన్ శ్రీరామ గుప్తా, నగర ప్రముఖులు కొల్లూరు గోపాలకృష్ణ,శ్యాం,కె.వి.వి.సత్యనారాయణ మరియు ఇతర గ్రామాల నుండి అనేకమంది విచ్చేసిన నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# మహిళకు రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



**ఇకాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మహిళకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కాకినాడ సంజయ్ నగర్ కు చెందిన దమ్ము లక్ష్మి కాకినాడ పర్యటనలో ఉన్న మంత్రి సుభాష్‌ను కలిసి తాను ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నానంటూ మంత్రికి తన సమస్యలు వివరించింది. తన భర్త రాము ఆరోగ్యం కూడా సక్రమంగా లేనందున సహాయం చేయాలంటూ కోరింది. తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మంత్రి సుభాష్ వెంట శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, జాతీయ బీసీల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, నురుకుర్తి వెంకటేశ్వర్లు, పలువురు బీసీ సంఘాల నాయకులు ఉన్నారు

# సానా సతీష్ బాబు చొరవతో నిరాశ్రయురాలికి నెరవేరనున్న సొంతింటి కల!



**కరప, మేజర్ న్యూస్ :** భర్తను కోల్పోయి, ఇద్దరు ఆడపిల్లలతో ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న కుడిపూడి లక్ష్మికి అండగా నిలిచారు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు. స్థానిక గ్రామస్తులు లక్ష్మీ దుస్థితిని సానా సతీష్ బాబు దృష్టికి తీసుకురాగా, ఆయన తన ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్‌కు సమస్య పరిష్కారానికి ఆదేశించారు. సతీష్ బాబు ఆదేశాలతో వెంటనే స్పందించిన తలాటం హరీష్, సిరిగలపల్లిలంక గ్రామానికి చేరుకుని లక్ష్మి కుటుంబానికి ఏం కావాలో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారికి ఇల్లు లేదని గుర్తించి, ఇంటి నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా, పవిత్రమైన తొలి ఏకాదశి రోజున ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలాటం హరీష్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ నలుకుర్తి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కొబ్బరికాయలు కొట్టి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. వెంకటేశ్వరరావు, నలుకుర్తి వెంకటేశ్వరరావు, తలాటం హరీష్.. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లక్ష్మి కుటుంబానికి అప్పగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం, ముఖ్య అతిథుల చేతుల మీదుగా వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, దుర్గారావు, అప్పారావు, అనసూరి శ్రీను, పెంకే శ్రీను, పితాని లోవరాజు, గుత్తుల సూర్యరావు తదితరులు పాల్గొన్నారు. సానా సతీష్ బాబు చూపిన మానవత్వం, తలాటం హరీష్ చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి "గట్టి" అభినందనలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పి.వి.ఎన్. మాధవ్‌ను పార్టీ కాకినాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మరియు రాష్ట్ర భవన నిర్మాణ కమిటీ సభ్యులు ఇంజినీర్ గట్టి సత్యనారాయణ అభినందించారు. మాధవ్‌ను విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు గంగాధర్, మాధుసూదన రావు, బుర్రి మురబీధరరరావు, ఇతర బిజేపిపార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఇంజినీర్ గట్టి సత్యనారాయణమాట్లాడుతూపార్టీ నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.

## ఏకాదశి పర్వదినం ప్రత్యేక కార్యక్రమాలు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన దెబ్బల పాలెం రామాలయం వద్ద వైకాపా నాయకులు శిడగం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 24 గంటల పాటు ఏకాహం నిర్వహించారు. అలాగే పవిత్ర ఎలా నది తీరాన కొలువైయున్న శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, విష్ణు సహస్రనామం లలితా సహస్రనామం, హనుమాన్ చాలీసా వంటి స్తోత్ర పారాయణాలు చేశారు. నెయిలి పేట రామాలయం వద్ద ఏకం నిర్వహించారు. స్థానిక బాలాజీతో సెంటర్లో వేంచేసి ఉన్నా బాలాజీ గుడిలో నిర్విరామంగా 24 గంటల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు.

## తొలి ఏకాదశి పురస్కరించుకుని ఉలిమేశ్వరంలో ఏకాహం మహోత్సవం

– పాల్గొన్న పలు భజన సమాజాలు



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, ఉలిమేశ్వరం గ్రామంలో మెరకవీధి రామాలయం వద్ద (ఎలిశెట్టి కామరాజు జమ్మియ్య గురువు సహకారంతో) తొలిఏకాదశిని పురస్కరించుకుని ఆదివారం శ్రీ మణికంఠ కోదండరామ బాలభక్త భజన సమాజం ఆధ్వర్యంలో 19వ ఏకాహా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఏకాహ మహోత్సవంలో దివిలి రాధాకృష్ణ మహిళా భజన సమాజం, పలు భజన సమాజంలు పాల్గొన్నాయి. అలాగే చదలాడ, వడ్లమూరు, కొండపల్లి, మండలంలోని పలు గ్రామాలలో తొలి ఏకాదశిని పురస్కరించుకుని ఆయా గ్రామాలలోని భజన సమాజంల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, మహిళా భక్తులు, పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం




**- డాక్టర్ బిఈవిఎల్.నాయుడు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వర్షాకాల వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియ జేశారు. వర్షాకాలంలో తడిగా, చిత్తడిగా ఉండే ప్రాంతాలు, దోమల స్వైర విహారం, వాతావరణ కాలుష్యం, క్రొత్త నీరు వెరసి వ్యాధులకు ఆలవాలం. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్య అధికారుల సూచనలు పాటించాలని, కాచిచల్లార్చిన నీరు త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ ఇంట్లోనే కాకుండా తమ పరిసరాలలో ఉండే వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులతో అన్నారు. ఇంటి పరిసరాలలో ఉండే దోమలకు ఆలవాలమయ్యే పాత ప్లాస్టిక్ వస్తువులు, రబ్బర్ టైర్లవంటి వ్యర్థాలను తొలగించాలని, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు మాట్లాడుతూ వర్షాకాలంలో దగ్గు, జలుబు జ్వరం వంటి వ్యాధులతో పాటు, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. తదుపరి శాంతినగర్, కొత్త కాకినాడ అయోధ్యనగర్ లలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ,ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, సీనియర్ వాలంటీర్ కళ్యాణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 47వ వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం"





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం 47వ వార్డులో నందు నిర్వహించు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గం కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) సాయిబాబా గుడి వీధిలో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" ప్రచార కార్యక్రమంలో విచ్చేశారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కాకర్లపల్లి చలపతిరావు, గొల్లపల్లి శ్రీనివాస్, ఏటుకూరి నాగమణి, కర్రీ శ్రీను, గుడాల లోవరాజు, మందరపు చిట్టిబాబు, గుబ్బల భాస్కరరావు, కముజు నెహ్రూ, పిల్లి వీరభద్రరావు, వాసంశెట్టి సత్తిబాబు, గుమ్మల శ్రీను, కంచిమర్తి లావణ్య, పొదరపు ఉమా, అప్పలరాజు, నాగ, కూటమి నాయకులు పాల్గొన్నారు

# రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా లోతా లక్ష్మణరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా లోతా లక్ష్మణ్ రావు రంపచోడవరంలో ప్రమాణ స్వీకారం చేశారు. రాజవొమ్మంగి మండలం వనకరాయి గ్రామానికి చెందిన లక్ష్మణరావు మూడు దశాబ్దాల నుండి తెలుగుదేశం పార్టీలో ఉంటు ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. అలానే 15 ఏళ్ల నుండి శరభవరం పంచాయతీ సర్పంచ్‌గా సేవలు అందిస్తున్నారు.ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, వైస్ ఛైర్మన్ సలాది బాపిరాజు, మరియు మెంబర్లుగా ఎన్నికైన ఆచంట శ్రీనివాసరావు, జయమ్మ, మాణిక్యం, రాంబాబు, సత్యనారాయణమ్మ, రామారావు, సాల్మన్ రాజు, శివ శంకర వరప్రసాద్, సత్యవతి, అమ్మాజీ, గీతాంజలి, రాంబాబు ల ప్రమాణస్వీకరణ తదనంతరం రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యులు శిరీష దేవి మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్ , గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్, గణజాల తాతారావు, జట్టు మధు, బాబ్జి, గంగాధర్, పెద్దిరెడ్ల సత్తిబాబు,పార్టీ నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు..

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామంలో ఆదివారం, పెద్దాపురం మండల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ రేలంగి వెంకట్రావు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి



**- ఎమ్మెల్యే పంతం నానాజీని కోరిన సర్పంచ్ బెజవాడ**
**- ఆకుపచ్చ రంగులో ఉన్న త్రాగు నీటిని ఎమ్మెల్యేకి చూపించిన బెజవాడ**
**రెండు నెలల్లో త్రాగునీటి, రోడ్లు, డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తా**
**- భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పంతం..**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ సోమవారం మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో త్రాగునీటి సమస్యపై సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ 1,50,000 మంది జనాభా ఉన్న రూరల్ మండలంలో గత రెండు నెలలుగా ఏడిబి రోడ్లు విస్తరణ పనుల్లో భాగంగా వాటర్ పైప్లైన్ తీయడం వల్ల నీటి కొరతకు ఇబ్బంది ఏర్పడిందని ముఖ్యంగా మా తిమ్మాపురం గ్రామంలో పండూరు కుళాయి చెరువు నుండి వచ్చే వాటర్ ఆకుపచ్చ రంగులు ఉంటుందని ఆ నీటిని ప్రజలు ఉపయోగించుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని దానికి తోడు పైపు లైన్ తరచూ రిపేర్ రావడంతో రిపేరు చేయడానికి నాలుగు రోజులు సమయం పడుతుందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వాటర్ ప్రింటర్రైజేషన్ అవ్వటం లేదు అన్నారు. మండల పరిషత్ నిధులు నుండి త్రాగునీటి సమస్యపై దృష్టి పెట్టి అలాగే పండూరు పంపింగ్ స్కీం ప్రక్షాళన చేయాలని పూర్తిస్థాయిలో వాటర్ అందించాలని కోరుతూ ఆకుపచ్చ రంగులో ఉన్న త్రాగునీటిని ఎమ్మెల్యేకి చూపించి సమస్య పరిష్కరించాలనికోరారు.

అనంతరం ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రెండు నెలల్లో త్రాగునీటి, రోడ్లు, డ్రైవ్ మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా పూర్తిచేస్తా అని, పూర్తిస్థాయిలో మండల ప్రజానీకానికి ఫిల్టర్ వాటర్ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే నానాజీ సానుకూలంగా స్పందించడంతో మండలంలోని గ్రామ సర్పంచ్‌లు అంతా హర్షద్వానాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సమ్మెలో పాల్గొనాలని

**- అంగన్‌వాడీ యూనియన్ పిలుపు**




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కార్మిక చట్టాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎపిఅంగన్‌వాడీ వర్కర్స్&హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చింది. యూనియన్ ప్రాజెక్ట్ కమిటి సమావేశం దాడి బేబి అధ్యక్షతన ఆదివారం పెద్దాపురంలో జరిగింది. ఈ సందర్భంగా దాడి బేబి మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్‌లుగా మార్పు చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని, కార్మికుల కనీస వేతనాలు అమలు చేయకుండా, ధరల పెంపుదలలో చొరవ ఎక్కువైందన్నారు. స్కీమ్ వర్కర్స్ అందరిని పర్మినెంట్ చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జూలై9న జరిగే సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్తేరు రాణి, కోశాధికారి నాగమణి, పాపయ్యమ్మ, పి.ఎల్.పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రమైనది ఏకాదశి వ్రతం



కాకినాడ, మేజర్ న్యూస్ : తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక గోడారిగుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిరంలో ఏకాదశి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడింది. మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఈ విశేష పూజలు జరిగాయి. ఈరోజు నుండి చాతుర్మాస్య పవిత్ర వ్రతం కూడా ప్రారంభం అవడం అందులో ఆదివారం కావడం విశేషమని అన్నారు. ఈరోజు నుండి నాలుగు నెలల పాటు చాతుర్మాస్య వ్రత దీక్షా కార్యక్రమాన్ని చేసేందుకు సంకల్పం చేయడం జరిగిందన్నారు. నాలుగు మాసాలు పాటు చేసిన పుణ్య ఫలితాన్ని భక్తులు పొందే విధంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విధంగా ఈ సంవత్సరం కూడా చాతుర్మాస్య వ్రత సంకల్పంలో భక్తులందరి గోత్రనామాలతో పూజలను చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతినిత్యం భగవంతునికి నివేదించే నైవేద్యానికి అవసరమైన బియ్యాన్ని అందచేయవచ్చని ఆయన చెప్పారు. ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థస్వామీజీ ఆదేశానుసారం ఏకాదశి వ్రత కార్యక్రమంలో భక్తులందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ఏకాదశి మహిమ మరియు భాగవతాధి గ్రంథాలలో ప్రస్తావించిన వివిధ అంశాలను ప్రవచన రూపంలో సత్యదేవ మందిర వ్యవస్థాపకులు డాక్టర్ పరశురామ్ వివరించారు. మందిరంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, దాసాంజనేయ స్వామి, ఉమా సాంబశివ శివలింగం నిత్య పూజలో భాగంగా ఆదివారం నాడు ప్రత్యేకంగా తులసి మాలలతో అలంకార కార్యక్రమాన్ని మద్వేష చేశారు. గురు మంత్ర మరియు తులసి పూజా కార్యక్రమాన్ని తుంగమణి, మౌనిక నిర్వహించారు. పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం నాడు పంచగవ్య పూజ హెూమ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

## నేడు గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అమలాపురం, మేజర్ న్యూస్** : ఈ నెల 7వ తేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీదారుల వినతులను స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోను 4 మునిసిపల్ ప్రధాన కార్యాలయాలలోనూ 22 మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లాకలె క్టర్ తెలిపారు.

అదేవి ధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతులు సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు. కావున అర్జీదారులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిలలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరి ష్కార మార్గాలు పొందాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పి4తో పేదల జీవితాలు మార్పు



**కాకినాడ, మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పి4 విధానంతో పేదల జీవితాల్లో మార్పు తథ్యమని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మండపాక సుబ్బు అన్నారు. స్థానిక పెద్ద మార్కెట్ లోని ఫౌండేషన్ కార్యాలయంలో సుబ్బు మాతృమూర్తి స్వర్గీయ మండపాక రాఘవమ్మ 22వ వర్ధంతి సందర్భంగా సుబ్బు, కుటుంబ సభ్యులు మండపాక వీర వెంకట సత్యనారాయణ, వనమర్తి సుబ్బారావు, మండపాక శ్రీను, మండపాక సాయిరాం, కాకినాడ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల సూర్యప్రసాద్, స్వర్గీయ మండపాక రాఘవ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండపాక వీరనాగన్న, కుటుంబ సభ్యులు సహకారంతో బైరవపాలెం కు చెందిన పేద మహిళల వైద్య నిమిత్తం ఆర్థికసహాయం చేశారు. ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా1134 వరోజు పేదలకు భోజన వసతి కల్పించారు. సుబ్బు మాట్లాడుతూ పి4 విధానాన్ని ప్రతి ఎన్నారై అందిపుచ్చుకుని ప్రతి పేదవాడి జీవితంలో మార్పు తేవాలని సూచించారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా పల్లె సీమలను అభివృద్ధి పథంలో పయనింపచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా జగదీష్, మండపాక నాగబాబు, ఫిరోజ్, మండపాక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి





**కాకినాడ, మేజర్ న్యూస్** : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆదివారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె.ప్రసాద్ డాక్టర్ జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ నేపథ్యంలో ఉపకులపతి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు అని, సంఘ సంస్కర్త, రాజకీయ దురంధురుడని, బీహార్‌లోని వెనుకబడిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించి వారి ఉన్నతికై పాటుపడ్డారన్నారు. వెనుకబడిన వర్గాల వారికి సమానత్వం కోసం అంకితమై ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ గారు 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినపుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తించుకోవాల్సిన విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, మాజీ ఉపకులపతులు, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దోనెలపాలెంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన ఎస్సై చిన్న బాబు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : మండలంలోని ధోనెల పాలెం గ్రామంలో బాల్య వివాహాలుచేసుకోవడంవలనకలిగే అనర్థాలను ఎస్సై చిన్న బాబు గ్రామస్తులకు వివరించారు. మైనర్లకు వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమని అటువంటి వాటిని ఎవరైనా ప్రోత్సాహిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో గంజాయిపండించడం, ట్రాన్స్పోర్ట్ చేయడంసారాయి తయారు చేయడం విక్రయించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

## నేడు సామర్లకోటలో కరెంట్ నిలుపుదల

**సామర్లకోట,మేజర్‌న్యూస్** : విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులలో భాగంగా అనగా పోతేన్సియల్ ట్రాన్సుర్మర్ రీప్లేసెమెంట్ గూర్చి ది.07 వ వతేది , సోమవారంఉదయం గం.7.00 నుంచి గం.10.00 వరకు 33/11 కె.వి సబ్ స్టేషన్ సామర్లకోట నుంచి వచ్చే 11 కెవి ఏమ్మావో ఫీడర్ కొత్తపేట, చిన్నవీధి కోటపేట, ఉప్పువారి వీధి, పాత ఏమ్మార్వో ఆఫీస్ బలుసులపేట, సంగీతరావు పేట, వీరాఘవాపురం, నీలమ్మ చెరువు, ఇందిరా కాలనీ, పెన్షన్స్ లైన్, మరియు 11కెవి ఇండస్ట్రియల్ ఫీడర్, ఎస్టేట్, ఇటీసీ సెంటర్ వీభీర్ మరియు 11కెవి అన్నపూర్ణమ్మా టవవసవతీ, నందు వీరాఘవాపురం, విగ్నేశ్వర థియేటర్, మట్టం సెంటర్, కొత్తూరు, నిమ్మతోట, సంపంగి తోట, తాండ్రపాప రాయుడు స్ట్రీట్, గణపతినగర్, మరియు 11కెవి రైల్వేస్టేషన్ స్టేషన్ ఫీడర్ నందు పాత్రులు వీధి, చిన్నవీధి, బళ్లమార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్ మరియు 11కేవి బీ బీర్ ఫీడర్ నందు బ్రౌన్ పేట, గణేష్ కాలనీ, సీతారామరాజు కాలనీ, యానదుల కాలనీ ,ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించ వలసినదిగా ఏఎండి ప్రభాకర్ఎగ్జిక్యూటివ్ఇంజినీర్,ఎలక్ట్రికల్, ఆపరేషన్, A.P.E.P.D.C.L,పెద్దాపురంవారుఒకప్రకటనలో తెలియచేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు



**పిఠాపురం, మేజర్‌న్యూస్** : డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జన్మదినోత్సవం (జులై 6) సందర్భంగా... పిఠాపురం బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు ఓలేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోస్థానిక సూర్యరాయ గ్రంథాలయ హాలునందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎస్ రాజు మాట్లాడుతూ... శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1901వ సంవత్సరం జులై 6వ తేదీన కలకత్తాలో జన్మించారని, ఆయన విద్యారంగంలో ఆయన చేసిన సేవలు అపారమైనవని, కేవలం 33 ఏళ్ళ వయసులో కలకత్తా యూనివర్సిటీ కులపతిగా(వైస్‌ఛాన్సలర్)గా నియమితులయ్యా రన్నారు. ఆయన ఒక దేశభక్తుడు, స్ఫూర్తిదాయక రాజకీయ నాయకుడని, దేశానికి విభజన తర్వాత మొదటి కేంద్ర మంత్రివర్గంలో వ్యవసాయ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. గొప్ప నైతికతకు నిలువెత్తు నిదర్శనమని, 1951లో ప్రస్తుత బీజేపీకి పునాది వేశారని, (ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే జెండా) అనే నినాదం మన జాతి ఏకత్వానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ కర్నీడి తాతీలు, సింహాద్రి, వంగూరు పవన్, ఏ.నందకిషోర్,ఏ. సూర్య నారాయణ, బాలెం నూకరాజు, పి.వి చలం, వెంకట రమణ మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు సామూహిక సీమంతాలు






**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆవరణలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు గిరిజన పూజారులతో రంపచోడవరం పరిసర ప్రాంతాలకు చెందిన గిరిజన మహిళా మూర్తులు126మందికి సామూహిక సీమంతాలు ఆదివారం జరిపించారు. భద్రాద్రి కొత్తగూడెం, అనకాపల్లి శోహం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అరుణానందస్వామీజీ ముందుగా తొలి ఏకాదశి పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి పూజ గిరిజన పూజారులతో నిర్వహించి భక్తులకు స్వామివారి తీర్ధ ప్రసాదాలతో స్వామీజీ ఆశీర్వాదం అందించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్.టి. కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వేంకటేశ్వరరావు, దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెంకట్ ఊత్కూరు, సూర్య రాట్నాల, తోట రామకృష్ణ, కాటమ రెడ్డి, ఇస్కాన్ ప్రభూజీ, గిరిజన పూజారులు కడబాల మోహనరావు, గుర్తేటి కృష్ణారెడ్డి, రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి కోఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి, స్థానిక ధార్మిక సంస్థల కార్యవర్గ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ గర్భిణీ మహిళా మూర్తులకు పసుపు, కుంకుమ, చీర, గాజులు, పండ్లు, పూలు, స్వీట్స్ అందించి ఆశీర్వదించారు.

## దంత వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి దుర్గేష్

**ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, వంక రాజకుమారి, విష్ణు దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవి రామరాజు**





**పెరవలి, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విష్ణు దంత వైద్య కళాశాల సహకారంతో జులై 6 వ తేదీ ఆదివారం పెరవలి గ్రామంలో దీపిక కన్వెన్షన్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికందులదుర్గేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెరవలి మండలం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ వంక రాజకుమారి దంపతులు, విష్ణు దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వి.రామరాజు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిడిజి గట్టిం మాణిక్యాలరావు, గాట్ సర్వీస్ కోఆర్డినేటర్ పుట్ట విజయశ్రీ, పెరవలి మండలం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవరపు వెంకట్రాయుడు, సెక్రెటరీ సలాది ఉదయభాస్కరరావు, ట్రజరర్ బూరుగుపల్లి రాజు, ఆర్సి అల్లూరి గౌరీరావు, జడ్సీ మాదిరెడ్డి కృష్ణకుమారి తోపాటు పెరవలి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## జూలై 7 సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్

**-ప్రజలకి పౌర సేవలు 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్**

**-పిజిఆర్ఎస్ పరిష్కార స్థాయి కోసం "1100"**

**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కార కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూలై 7 వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100" మీ-కోసం కాల్ సెంటర్" కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితీ తెలుసుకోవచ్చునని ఆమె తెలిపారు. జూలై 7 వ తేది ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల, సచివాలయ స్థాయిలో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం meekosam.ap.gov.in పోర్టల్ లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని ఆమె తెలియ చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకి పౌర సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. అందుకోసం ప్రజలు వారి సెల్ ఫోన్లు లో ఈ నంబర్ సేవ్ చేసుకోవాలని కోరారు.

# జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మరియు ఇన్‌ఛార్జి రెక్టార్‌ల నియామకం





**– ఉత్తర్వులు జారీ చేసిన విసి ప్రసాద్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ఆదేశాల మేరకు జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మరియు ఇన్‌ఛార్జి రెక్టార్‌ను నియమిస్తూ ఉత్తుర్వులు జారీ చేశారు.యుసిఇకె ఈఈఈ విభాగం ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.ఆర్.శ్రీనివాసరావును ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా నియమించారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తించిన ప్రొ.వి.రవీంద్రనాథ్‌ను బాధ్యతల నుండి రిలీవ్ చేయడం జరిగింది. అదేవిధంగా జెఎన్‌టియుకె యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొ.వి.వి.సుబ్బా రావును ఇన్‌ఛార్జి రెక్టార్‌గా నియమించారు. ఇప్పటివరకు రెక్టార్‌గా విధులు నిర్వర్తించిన ప్రొ.కె.వి.రమణను బాధ్యతల నుండి రిలీవ్ చేయడం జరిగింది. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొ.ఆర్.శ్రీనివాసరావును మరియు ఇన్‌ఛార్జి రెక్టార్‌గా నియమితులైన ప్రొ.వి.వి.సుబ్బారావును ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యూనివర్శిటీ అధికారులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి-మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ ప్రభుత్వం రాబిస్ వ్యాధి నివారణ కోసం ఉచితంగా అందించే రాబిస్ వ్యాక్సిన్ ను తమ పెంపుడు కుక్కలకు వేయించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా జూలై 6 వ తేదీ పెరవలి దీపిక కన్వెన్షన్ వద్ద పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెటర్నరీ వైద్యులు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్ శిబిరానికి వచ్చిన పెంపుడు కుక్కలకు ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ రాజకుమారి దంపతులతో కలిసి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రిషి ప్రసాద్, పెరవలి పశు వైద్యాధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర, ఖండవల్లి పశువైద్యాధికారిని డాక్టర్ సల్మా, డాక్టర్ అలహరి మౌనిక ఇతర వెటర్నరీ అసిస్టెంట్లు తోపాటు పెరవలి మండలం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవరపు వెంకటరాయుడు దంపతులు, సెక్రటరీ సలాది ఉదయ భాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు ఇతర లైన్స్ క్లబ్ నెంబర్లు పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ, జనసేన అధ్యక్షుడు పిప్పర రవికుమార్, పెరవలి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారికి వజ్రాలహారం బహూకరణ



**అన్నవరం ,మేజర్‌న్యూస్:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ అనంతలక్ష్మి అమ్మవారికి భక్తులు వజ్రాల హారం బహూకరించారు. శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో దాత మట్టే సత్య ప్రసాద్ దంపతులు స్వామి వారికి అమ్మవారికి 122 గ్రాముల బంగారు, వజ్రములతో సుమారు 20లక్షల రూపాయల విలువ గల హారం అనంత లక్ష్మి సమేత సత్యవతి దేవి అమ్మవారికి బహూకరించారు. ఆదివారం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావుకు అందించారు.

## సోమవారం కాకినాడలో యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూలై 7 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సకాలంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ సేవలు






**– డా. ముత్తా నవీన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్:**రోటరీగోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న రోటరీ బ్లడ్ బ్యాంక్ సేవలు సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని బ్లడ్ బ్యాంక్ నూతన అధ్యక్ష బాధ్యత చేపట్టిన డాక్టర్ ముత్తా నవీన్ ప్రకటించారు. రోటరీ క్లబ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో తనతో పాటు తన కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. కార్యదర్శిగా నల్లమిల్లి మాచారెడ్డి, సభ్యులుగా ఠాగూర్, మమతా శ్రీనివాస్, జి.వి.కృష్ణ ప్రకాష్, చిరంజీవి రెడ్డి, రవి శర్మ, డాక్టర్ త్రిమూర్తులు రాయుడు, సతీష్, వడ్డాది ఆదిత్య, పాబోలు చిన్న పున్నయ్య, జి.శ్యామ్, ధనసాగర ప్రసాద్, గౌరవ సభ్యులుగా పిడిజి డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, ఉదయభాను, డాక్టర్ సతీష్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, రానున్న సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్నికైన తాళ్లూరి శ్రీనివాస్ రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్తా నవీన్ మాట్లాడుతూ రోటరీ బ్లడ్ బ్యాంక్ సేవలు ఉభయగోదావరి జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రజా అవసరాలను గుర్తించడంలో రొటేరియన్లు ఎల్లప్పుడూ ముందుంటారని బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చక్కని నిదర్శనమని చెప్పారు. ఇందుకు డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు కృషిని అభినందించాలని ఆయన చేసిన ఈ ప్రాజెక్టు రూపకల్పన నేడు వేలాదిమందికి పునర్జన్మ నిస్తోందని డాక్టర్ ముత్తా నవీన్ అన్నారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహణ ద్వారా సేకరించిన రక్తాన్ని ఎప్పటికప్పుడు అత్యాధునిక వైద్య పరికరాలతో పరీక్షలు నిర్వహించి రోగుల కోసం సిద్ధంగా ఉంచుతున్నామని,ఇందుకునిష్ణాతులైనవైద్యబృందం నిరంతరంపనిచేస్తుందని చెప్పారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు స్వీయ పర్యవేక్షణలో స్వచ్ఛంద రక్తదాతలకు ప్రోత్సాహకాలను ఎటువంటి ఆలస్యం లేకుండా వెనువెంటేనే అందుకు సంబంధించిన పత్రాలను అందించడం జరుగుదోందని చెప్పారు. దాతల సహకారం తో మరింత సేవలను ప్రజలకు సకాలంలో అందించడం జరుగుతుందని డాక్టర్ ముత్తా నవీన్ చెప్పారు.కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, డాక్టర్ టీవీ బాలకృష్ణ, క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, డాక్టర్ చేయూత రవి, సోనీ బుజ్జి, నేతి నాగేశ్వరరావు, టేకుమూడి సూర్యనారాయణ, కోటగిరి నాని, ఎస్.శ్రీకాంత్, చోటిశెట్టి పద్దరాజు, సత్తి రవి రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# విజయవంతంగా జర్నలిస్టుల వైద్య శిబిరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తన సభ్యులకు జన్మభూమి పార్కు సమీపంలోని డా. ఓబుల్ రెడ్డి హెల్త్ కేర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. రెండు విడతలలో ప్రెస్ క్లబ్ లో సభ్యులైన వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ప్రతినిధులు సుమారు 133మందిలో దాదాపు అందరు పాత్రికేయులు, కెమెరా మెన్ లు వారి కుటుంబ సభ్యులతో కలిసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొద్దిమందికి చిన్న చిన్న సమస్యలు తప్ప, మిగిలిన అందరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వైద్య నిపుణులు తెలిపారు.ముఖ్యంగా ఈసీజి,2డి ఎకో, స్కానింగ్,వివిధ రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగరు పరీక్షలు నిర్వహించి గుండె వైద్య నిపుణులు డా. జి.ఓబుల్ రెడ్డి, జనరల్ సర్జన్ డా. మల్లిడి భార్గవి తగు ఆరోగ్య సూచనలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. విధి నిర్వహణతో బాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ హాస్పిటల్ నుండి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మోహన్, కార్యవర్గ సభ్యులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు. డా. ఓబుల్ రెడ్డి, డా. భార్గవి, హాస్పిటల్ సిబ్బంది లను సముచిత రీతిలో సత్కరించారు. వైద్య శిబిరం విజయవంతం అయిందని, త్వరలో కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు రాజేష్, మోహన్ వెల్లడించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాబీస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రారంభించిన సుధాకర్ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రపంచ జునోసిస్ దినోత్సవ సందర్భంగా అనపర్తి గ్రామంలోని ప్రాంతీయ పశువైద్యశాల నందు ఆదివారం పెంపుడు జంతువులకు రాబీస్ వ్యాధి నిరోధిక టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు డెల్టా కమిటీ ఉపాధ్యక్షులు తమలంపూడి సుధాకర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పెంపుడు జంతువులకు రకరకాల వ్యాధులు వస్తుంటాయని, వాటి ద్వారా పెంపుడు జంతువులను పెంచుకునే వారికి కూడా సోకే అవకాశాలు ఉన్నాయని అటువంటి వాటిపై అవగాహన కల్పించుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరు శ్రీనివాస్ రెడ్డి (దత్తుడు శ్రీను) మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డాక్టర్ల పర్యవేక్షణలో ఈ రోజున సుమారు 100 శునకాలకు రాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్.వై శ్రీనివాస రావు, పొలమూరు పశు వైద్యశాల డాక్టర్ టి.రామచంద్రారెడ్డి, అనపర్తి ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు. పెంపుడు జంతువుల్లో వచ్చే అనేక రకాల జోనోటిక్ వ్యాధులకు సంబంధించి అవగాహన కల్పించి వ్యాధికి సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లిడి ఆదినారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ ఒంటిమి. సూర్యప్రకాశ్ రావు, టిడిపి సీనియర్ నాయకులు తమలంపుడి సత్తిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**పిఠాపురం, మేజంన్యూస్ :** రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికైనట్టు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. లక్ష్మణరావు తెలిపారు. కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పిఠాపురం స్థానిక ఆర్ఆర్ బి హెచ్ఆర్ లో కళాశాల నందు ఆదివారం బాల బాలికల బాక్సింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా నలమూలాల నుండి 50 మంది సబ్ జూనియర్స్ బాలబాలికలు పాల్గొన్నారని, ఇందులో నలుగురు బాలురు, ఒక బాలిక మొత్తం ఐదుగురు బాక్సర్లు ఎంపికయ్యారని, సబ్ జూనియర్ బాలురు విభాగంలో 37కేజీ D.V.S.పవన్ కుమార్ (కొమరగిరి), 43కేజీలు కె. కె.వీరారెడ్డి (కాకినాడ), 46కేజీలు బోను జయదీప్ (పిఠాపురం), 70కేజీలు సిహెచ్. లోహిత్ (పిఠాపురం), బాలికల విభాగంలో 40కేజీలు షేక్ హమీద (పిఠాపురం) వీరు స్వర్ణ పథకాల సాధించిరాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యార న్నారు. ఎంపికైన వారు ఈనెల12,13 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కాకినాడ జిల్లా నుండి పాల్గొన్నట్లు తెలిపారు. జూనియర్స్ ఓపెన్ విభాగంలో జే. గౌతమ్(కొమరగిరి),పి.తేజ(పిఠాపురం),జేఆర్అరుణ్ (పిఠాపురం) స్వర్ణపథకాలు, జెఆర్ ఆదిత్య రజిత పథకం సాధించారన్నారు. ఈ పోటీలను అడ్వకేట్ సిహెచ్ శ్రీనివాస్ ప్రారంభించి అనంతరం బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జి.శివప్రసాద్, పి.కృష్ణ, పవన్ వ్యవహరించారు.

# బూటకపు హామీలు ఇచ్చి మోసం చేసిన కూటమి ప్రభుత్వం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలను నమ్మించి బూటకపు హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా అన్నారు. ఆదివారం జగ్గంపేటలోని గోకవరం రోడ్డులో ఉన్న సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దాడిశెట్టి రాజా పాల్గొని ప్రసంగించారు. రేపటి నుంచి గ్రామంలోని ప్రతి గడపకు తిరిగి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అందయ్య లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసిపి విజయం ఖాయమని , రాబోయే ఎన్నికల్లో తోటనరసింహం ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వైసిపి యువ నాయకులు రాంచి మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రస్తుతశాసనసభ్యున్ని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు అని,తనతండ్రి తోట నరసింహం మంత్రిగా , పార్లమెంట్ సభ్యులుగ , వివిధ పదవుల్లో ఆయన పని చేశారని గుర్తు చేశారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా బాబు సూరిటీ మోసంగ్యారంటీ అనే దాని గురించి వివరించారు. కార్యక్రమం అనంతరంతోటనరసింహం పుట్టినరోజు సందర్భంగా అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు, కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఓమీ రఘురాం , ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు, జగ్గంపేట మండలం అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, నాలుగు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.